పేదల భూముల్లో పెద్దోళ్ల దర్జా!

- బడాబాబుల చేతుల్లో వందలాది ఎకరాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

ఓజిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : ఓజిలి మండలంలోని పలు గ్రామాల్లో భూముల ధరలు ఏడాదికేడాది ఆకాశాన్నంటుతున్నాయి. ప్రతి గ్రామంలో విస్తారంగా ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ భూములపై కన్నేసిన బడాబాబులు రెవెన్యూ అధికారులను లెక్కచేయకుండా భూములు ఆక్రమిస్తున్నారు. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. మండలంలోని ఓజిలి, మనవాలి, మాచవరం, తిరుమలపూడి, కుందాం, ఆరిమేనిపాడు, రావిపాడు, వెంకట రెడ్డిపాలెం, కొత్తచెరువు, సగుటూరు, ఇనుగుంట, రావిపాడు, అత్తివరం, కురు గొండ, బత్తలాపురం, రాజుపాలెం, రాచపాలెం, వీర్లగునపాడు, గ్రద్దగుంట, పున్నేపల్లి, భట కనుపూరు, పెద్దపరియ, మానమాల, చుట్టుగుంట, పార్లపల్లి, రుద్రాయపాలెం, విజయా నెల్లూరు, వాకాటివారికండ్రిగ, భువనగిరిపాలెం, చిల్లమానుచేను, సగుటూరు, నెమళ్లపూడి, కొత్తపేట, జోస్యులవారికండ్రిగ, అత్తివరం, కారూరు, వజ్జావారిపాలెం, బండారుగుంట, రాజానగరం, గుర్రంకొండ, కార్జిమేడు, పాలెంపాడు, పోలిపాడు.. ఇంకా పలు నరగామాల్లో సర్వే నంబర్ వన్‌లో వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఏళ్ల తరబడి భూ బకాసురులు భూములను ఆక్రమించుకొని సవక, జామాయిల్, మినుము పంట సాగు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

ఆక్రమణల చెరలో : ఆక్రమణలో చెరువు లోతట్టు ప్రాంతాలు, సీజెఎఫ్ఎస్, గుంట పోరం బోకు, మేత పోరంబోకు భూములు కబ్జాకు గురై ఉన్నాయి. ఆక్రమిత భూములను ఖాళీ చేయాలని ఉన్నతాధికారులు తనిఖీలు చేసినా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఒకవేళ ఆక్రమిత భూముల జోలికి వెళితే తహశీల్దార్‌నే మార్చేస్తు న్నారు. దీంతో మనకెందుకులే అని రెవెన్యూ అధికారులు ఆక్రమణ భూముల వైపు కన్నెత్తి చూడకపోగా బడాబాబులు రెచ్చిపోతున్నారు.

భూ సర్వేతో ఆక్రమణలు తొలగేనా : ప్రభుత్వం భూ సర్వే చేయించి ఆక్రమణలకు గురైన భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలని చూస్తుంటే కొన్ని చోట్ల భూసర్వే చేస్తే ఎక్కడ లొసుగులు బయటపడతాయో అనిబడాబాబులకు చెమటలు పడుతున్నాయి. అధికారులు నిక్కచ్చిగా వ్యవహరిస్తే వందలాది ఎకరాలను ఆక్రమణల చెర నుంచి ప్రభుత్వపరం చేసుకోవచ్చు. భూమిలేని నిరుపేదలో ఎంతోమందికి ఖాళీ భూములు పంపిణీ చేయవచ్చని పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భూములను కబ్జాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు గుర్తు చేస్తున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కాణిపాకం ఆలయం...

మరింత అభివృద్ధికి కృషి

- రూ.30 కోట్లతో ప్రసాదం పథకం ప్రతిపాదనలు - దేవాదాయశాఖ మంత్రి కొట్టు

కాణిపాకం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కుటుంబ సమేతంగా ఆయన కాణిపాకం స్వామి వారిని దర్శించుకొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కాణిపాకం ఆలయం బ్రహ్మాండంగా అభివృద్ధి చెంది ఆలయ రూపురేఖలు పూర్తిగా మారాయన్నారు. ఈ ఆలయం మరింత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో వున్న ప్రధాన దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. తద్వారా భక్తులకు భవిష్యత్తులో కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించడానికి అవకాశం వుంటుందన్నారు. తద్వారా ఆయా ఆలయాల్లో ప్రశాంత వాతావరణం వుంటుందని తెలిపారు. కాణిపాకంలో పవిత్ర పుష్కరిణిలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తరహాలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి నీటిని పరిశుభ్రంగా వుంచడానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఇందుకోసం కామన్ గుడ్‌ఫండ్ నుండి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇదిలా వుండగా కాణిపాకంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా ప్రసాదం పథకం ద్వారా 30 కోట్ల రూపాయలను కేటాయించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి గత నెల రోజుల క్రితం తాను ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేసినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. దాతల సహకారంలో కాణిపాకం దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా కాణిపాకం ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తి చేసి రాష్ట్రంలో మొట్టమొదటగా మహాకుంభాభిషేకం నిర్వహించడం జరిగిందని రెండవదిగా శ్రీశైలం దేవస్థానంలో కుంభాభిషేకం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి వివరించడం జరిగిందని మంత్రి సత్యనారాయణ తెలిపారు. ఈ మహా కుంభాభిషేకాలు నిర్వహించడం ద్వారా ఆలయాల్లో స్వామి వారికి శక్తి మరింతగా పెరుగుతుందని స్వామి వారిపై భక్తులపై మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఇదిలా వుండగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆలయ చైర్మన్, ఇఓలు మంత్రికి వివరించారు.

గణనాధుడి సేవలో మంత్రి

మంత్రికిస్వామి వారి చిత్రపటం అందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, ఇఓ, చైర్మన్లు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శుక్రవారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకొన్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన మంత్రికి పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు ఎంఎస్ బాబు, ఆరణి శ్రీనివాసులులు, ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఇఓ రాణాప్రతాప్, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహాలయంలో కూడా వారు పూజలు నిర్వహించారు. వారికి వేద మండపంలో వేదాశీర్వచనం చేసి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, చైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఓ రాణా ప్రతాప్‌లు స్వామి వారి చిత్రపటాలు, ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. మంత్రి వెంట ఆలయ ఇఇ వెంకటనారాయణ, ఎఇఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, సూపరిటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

1 నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీ, బ్యానర్లు నిషేధం

కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లను రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 1వ తేదీ నుండి పూర్తి స్థాయిలో నిషేధించిందని, జిల్లాలో ఇందుకు సంబంధించి జిఓనెం.65 పక్కాగా అమలు చేయడానికి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ ప్రింటర్ల యాజమానులు సహకరించాలని కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశహాలులో శుక్రవారం కలెక్టర్ హరి నారాయణన్ ప్లాస్టిక్ ఫ్లెక్సీ, బ్యానర్ల ప్రింటింగ్ యాజమానులతో వారి సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఫ్లెక్సీ, బ్యానర్లను ప్రభుత్వం నవంబర్ 1వ తేదీ నుండి నిషేధిస్తోందని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 150 మంది ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు వున్నారని, వీరు ప్లాస్టిక్ బ్యానర్ల నిషేధానికి సహకరించి ప్రభుత్వం సూచించిన క్లాత్ బ్యానర్‌లను వినియోగించాలన్నారు. దీనిపై ఫ్లెక్సీ ప్రింటర్ల యాజమానులు మాట్లాడుతూ ప్రస్తుతం తమ వద్ద వున్న మిషనరీ క్లాత్ బ్యానర్ల తయారీకి అనుగుణంగా మార్చుకోవడంతో పాటు ప్రస్తుతం తాము వినియోగిస్తున్న మిషనరీలు 10 నుండి 15 లక్షల రూపాయల వరకు వివిధ బ్యాంకుల్లో రుణాలు పొంది కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. ఈ రుణాలకు సంబంధించి బ్యాంకులకు తాము ప్రతి నెలా చెల్లింపులు చేస్తున్నామని, కోవిడ్ పరిస్థితుల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు తయారు చేసే కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. ప్రస్తుతం తమ వద్ద వున్న మెటీరియల్ కొనుగోలు చేసిన సంస్థలకు అప్పగించే విషయంపై 300 జిఎంఎస్‌పైన ప్రింటింగ్ చేసుకొనేలా అవకాశం కల్పించాలని కోరారు. ప్లాస్టిక్ బ్యానర్ల నిషేధంను మరో ఏడాది పాటు సడలిస్తే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అందుకు అవసరమైన సామాగ్రిని సమకూర్చుకొంటామని యాజమానులు పేర్కొన్నారు. ఈ విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లెక్సీ ప్రింటర్ల యాజమానులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, నవంబర్ 1 నుండి ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీల నిషేధంకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ నరేంద్రబాబు, ఎఇఇ మదన్‌మోహన్‌రెడ్డి, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి, మున్సిపల్ కమీషనర్లు, ఫ్లెక్సీ ప్రింటర్ల యాజమానులు చందు, మోహన్, వీరమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1న సర్వదర్శన టైమ్‌స్లాట్

-డిసెంబర్ 1న విఐపి బ్రేక్ దర్శన సమయం మార్పు

తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి: సాధారణ సర్వదర్శనం విధానాన్ని (టోకెన్లు లేకున్నా) శ్రీవారి దర్శనానికి అనుమతించే విధానాన్ని కొనసాగిస్తూ ,తక్కువ సమయంలో ఇష్టదైవమ్ దర్శనం చేయించేలా సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి టిటిడి సిద్ధమైంది. ఇందుకు నవంబర్ 1వ తేదీ మంగళవారం ముహూర్తం ఖరారుచేసింది. ఆరోజు నుంచి నిర్విరామంగా, యధాతథంగా ఏ రోజు దర్శన టోకెన్లు అదేరోజు తిరుపతిలోని శ్రీనివాసం, గోవిందరాజస్వామి ఉచితసత్రాలు, అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని కౌంటర్లలో జారీచేస్తారు. దేశం నలుమూలల నుంచి తిరుపతికి చేరుకున్న భక్తులు తమ ఆధార్‌కార్డు ఆధారంగా ఈ టోకెన్లు అందుకోవచ్చు. శని,ఆదివారాలతోబాటు సోమ, బుధవారాల్లో రోజుకు 20వేల నుంచి 25వేల వరకు టోకెన్లు, మంగళ, గురు, శుక్రవారాల్లో రోజుకు 15వేల టోకెన్లు ఆప్‌లైన్‌లో తిరుపతిలో జారీచేస్తారు. టోకెన్లు పూర్తయితే ఆరోజు కౌంటర్లు మూతబడతాయి. టోకెన్లు పొందిన భక్తులు అదే రోజు ఆ సమయానికి కొండకు చేరుకుంటే సత్వరం దర్శనం చేసుకునేలా చూస్తారు.

-డిసెంబర్ 1నుంచి బ్రేక్ దర్శనం మార్పు!:

తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు సత్వరం మరింత సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేసుకునేలా ఉదయంవేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పు చేస్తున్నారు. రానున్నడిసెంబర్ 1నుంచి ఈ నూతన సమయం అమలుకానుంది. డిసెంబర్ 1వతేదీ ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు దర్శనం కల్పిస్తారు. తిరుమలలో గదుల కొరత కారణంగా భక్తులు తిరుపతిలోనే బస చేయాలని, ఇందుకోసమే విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుకు నిర్ణయించామన్నారు. శుక్రవారం ఉదయం అలిపిరిలో ఈ విషయాలను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించారు.

జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి...

66 క్లైమ్స్‌కు రూ.3.43 కోట్లు ఆమోదం

- జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల పరిస్థితులు - పి.ఎం.ఈ.జి.పి. ఋణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలి - తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, అక్టోబర్28 ప్రభాతవార్త: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో అనుకూల వాతావరణ ఉందనే విషయాన్ని విస్తృత ప్రచారం కల్పించాలని పి.ఎం.ఈ.జి.పి. ఋణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఎస్..ఎం.ఈ.ల ఏర్పాటుకు మండల స్థాయిలో జరిగే సమావేశాలలో పరిశ్రమల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించాలని పరిశ్రమల శాఖ ఎ.పి.ఐ.ఐ.సి., బ్యాంకర్లు తదితర సంబంధిత అధికారులతో అన్నారు. ముందుగా ప్రధానమంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి) కింద ఎ.పి., కె.వి.ఐ.బి., కె.వి.ఐ.సిలను సమీక్షిస్తూ లక్ష్యసాధనలో పురోగతి మెరుగుపడాలన్నారు. ఎల్.డి.ఎం. వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగల్ డెస్క్ విధానంలో జిల్లా ఏర్పాడినాటి నుండి 332 పరిశ్రమలకు గాను 319 అనుమతులు ఇచ్చామని, మరో 13 పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 66 పరిశ్రమలకు ప్రోత్సహకాలు రూ.3.43 కోట్లు అందించటానికి నేడు అమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సీడి 12, విద్యుత్ సబ్సీడి 30, వడ్డీ రాయితీ 19, జీఎస్టీ 1, స్టాంప్ డ్యూటీ 2, ల్యాండ్ కన్వర్షన్ 1, ల్యాండ్ క్రాప్ట్ 1, పరిశ్రమలు ఇందులో ఉన్నాయన్నారు. సి.డి.పి. ప్రోగ్రాం కింద శ్రీకాళహస్తి, గుంటకిందపల్లి వద్ద కళంకారీ హ్యాండ్ క్రాఫ్ట్స్ క్లస్టర్, తిరుమణ్యం వద్ద ప్రింటింగ్ క్లస్టర్ల ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు. తొందర్లో రియల్ టైమ్ జి.ఎస్.టి. సమాచార మార్పిడి కొరకు ఆండ్రాయిడ్ యాప్ అందుబాటులోకి రానున్నదని, తిరుపతి జిల్లా నుంచి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు ఆగష్టు నాటికి దాదాపు రూ.6774 కోట్లుగా ఉందని వివరించారు. జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణకు కమిటీ చర్యలు చేపట్టిందని, తరచూ తప్పనిసరి సంబంధిత అధికారులు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించి తప్పనిసరి అమలు చేసేలా చూడాలని ఆదేశించారు. పరిశ్రమలకు కావాల్సిన నీటి సౌకర్యాలపై సమీక్షంచారు. నేటి వరకు 28 పరిశ్రమలను తనిఖీ చేయడం జరిగిందని సంబంధింత అధికారులు వివరించారు. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరష్కరించాలని ఆదేశించారు. ఎ.పి.ఐ.ఐ.సి.కి సంబంధించిన అంశాలలో ప్లాట్ కేటాయింపులలో ఈ.ఎం.సి.-2లో1, ఎం.ఎస్.ఎం.ఈ రామిరెడ్డిపల్లి రెడీమేడ్ గార్మెంట్స్‌కు 1, గుంటకిందపల్లి కళంకారి క్లస్టర్1, ఈ.ఎం.సి-2ఓ, డబ్ల్యుఎస్ బిల్డింగ్‌కు1 కలిపి మొత్తం పెట్టుబడి రూ.1371 లక్షలతో 1013 మందికి ఉపాధి కల్పించే ప్రతిపాదనలను కమిటీ అమోదించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్‌రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి నాయుడుపేట చంద్రశేఖర్, తిరుపతి సుహానా సోని, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, డి.సి. లేబర్ డిపార్టుమెంట్ బాలు నాయక్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య, పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకొంటే...

ఆర్థిక స్వాలంబన

- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఎంకె తులసీ

ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై మహిళా సంఘాల సభ్యులతో జరిగిన అవగాహన సమావేశంలో

చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త: స్వయం సహాయక సంఘాల మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఎంకె తులసీ పేర్కొన్నారు. డిఆర్‌డిఎ సమావేశమందిరంలో శుక్రవారం ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న పిఎంఎఫ్ఎంఇ పథకంపై ఆహార శుద్ధి పరిశ్రమలు స్థాపించడానికి ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ జోనల్ మేనేజర్ జనార్ధన్, హార్టికల్చర్ డిడి మధుసూధనరెడ్డి, ఎల్డీఎం శేషగిరిరావులతో కలిసి డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం(పిఎంఎఫ్ఎంఇ)ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం క్రెడిట్ లింక్ సబ్సిడీ పథకం అని, ఈ ప్రాజెక్ట్‌కు అయ్యే మొత్తం వ్యయంలో 60ః40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా వుంటాయన్నారు. 2021 మార్చిలో రాష్ట్రంలో ఈ పథకం ప్రారంభం అయ్యిందని, దీని కాలపరిమితి 5 సంవత్సరాలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. ఇప్పటికే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వున్న వారు కొత్తగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించాలనుకొన్న వారు ఈ పథకం ద్వారా లబ్ది పొందడానికి దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. పరిశ్రమల నిర్వహణ, అభివృద్ధికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధల పట్ల అవగాహన, లైసెన్స్ పొందడానికి తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందడానికి సూక్ష్మ పరిశ్రమలతో పాటు కోటి రూపాయల వరకు బ్యాంకుల ద్వారా రుణం పొందడానికి అవకాశం వుందన్నారు. బ్యాంకులకు పేమెంట్లు సక్రమంగా తిరిగి చెల్లిస్తున్న సంఘాలకు ఇది మంచి అవకాశం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోనల్ మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు, శిక్షన ప్రక్రియను అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఇప్పటికే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వున్న వారు తమ యూనిట్లను అప్‌గ్రేడ్ చేయడానికి ఆర్థిక, సాంకేతిక సహాయంను ఈ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. హార్టికల్చర్ డిడి మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికంగా ముందడుగు వేయాలన్నారు. ఎల్డీఎం శేషగిరిరావు మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా బ్యాంకులు మళ్ళీ రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ డిపిఎంలు వెంకటేష్, మధుసూధన్, జవహర్‌భాషా, సంఘాల మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో శాంతిభద్రతలు ఉన్నాయా!: బొజ్జల

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రౌడీ రాజ్యాం కొనసాగుతోందని ప్రజలకు న్యాయం కల్పించాల్సిన రక్షణశాఖ బ్రోకర్లుగా మారి బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులు బెదిరిస్తూ నేరస్తులకు అనుకూలంగా రాసివ్వమంటూ బ్లాక్‌మెయిల్ చేయడం దారుణమని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక ఆర్టీసి బస్టాండు సర్కిల్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఆవేశపూరితంగా మాట్లాడారు. ఇదేమి రాజ్యం..ఇదేమి రాజ్యం..రౌడీ రాజ్యం అంటూ నినాదలు చేశారు. స్వల్పవ్యవధిలో ఆరు హత్యలు జరిగాయని ధ్వజమెత్తారు. రేణిగుంట డివైఎస్‌పి రామచంద్ర చంద్రిత కేసులో నిందితులను రక్షించుటకు బాధితులను వేధించడం గమనిస్తే శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంద న్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన డివైఎస్‌పి రామచంద్ర శ్రీకాళహస్తికి వస్తానని హెచ్చరించడం గమనిస్తే ఆయన అధికారా? లేక రాజకీయ బ్రోకరా అని ప్రశ్నించారు. తాను శ్రీకాళహస్తిలోనే ఉన్నానని డివైఎస్‌పికి దమ్ముంటే వచ్చి తేల్చుకోవాలని సుధీర్‌రెడ్డి ఛాలెంజ్ విసిరారు. ఎవరో చనిపోతే చంద్రిత హత్యకేసులో నిందితుని శవమే అంటూ బుకాయించడం సినిమా స్టోరీని మరిపిస్తోందని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం పార్టీ నిస్వార్థ పూరిత నాయకుడు సంపత్‌కుమార్ తన వద్ద ఉన్న రూ.10లక్షలు రమణయ్యకు అప్పుగా ఇచ్చాడని దీన్ని తీసుకోవడం కోసం గురువారం ఉదయం 9గంటలకు పసల రమణయ్య ఇంటికి వెళ్ళి డబ్బు అడగ్గా ఈవివాదం చినికి చినికి గాలివానలా మారిందని దీందతో రమణయ్యబంధువు పసలసురేష్, సాయి, శశి అనే వ్యక్తులు వచ్చారని దీంతో సంపత్‌ను కొట్టడం, బెదిరించడంతో గదిలోకి వెళ్లి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సూసైడ్‌నోట్ ఉన్నా ఇప్పటి వరకు ఒక్కరినీ అరెస్టు చేయడం లేదని పోలీసులు, వైకాపా పార్టీ నాయకులు పాత్ర ఉందని ఆరోపించారు. సంపత్‌కుమార్‌ను హత్య చేసిన వారిని అదుపులోకి తీసుకురావాలన్నారు. శ్రీకాళహస్తిలోనే ఇన్ని హత్యలు జరుగుతున్నా ఇప్పటి వరకు ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఎంఎల్‌ఏ హస్తం లేకపోతే పసల సురేష్, రామకృష్ణ, శశిలను ఎందుకు అరెస్టు చేయలేదని వీరిని తప్పించేందుకే అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆలయ చైర్మన్‌ను పదేపదే తాగూర్ ఇంటికి ఎందుకు పంపించారని ప్రశ్నించారు. పసల సురేష్‌కు ఎస్‌సి,ఎస్‌టి సెల్ సభ్యుడుగా ఉన్నారని వీరందరిపై రౌడీ షీటర్‌ను ఓపెన్ చేయాలని తెలిపారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత వద్ద ఎంఎల్‌ఏ రౌడీ యుజం నశించాలి.. ఎంఎల్‌ఏ డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో రౌడీ రాజ్యానికి చరమగీతం పాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, ఉపాధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి, పార్లమెంటు నాయకులు కంటారమేష్, రంగినేని చెంచయ్య నాయుడు, ప్రకాష్ నాయుడు, చక్రాల ఉష, రాష్ట్ర మహిళా నాయకురాలు రేణుకాదేవి, సుమతి, శ్రీలక్ష్మి, చిట్టెమ్మ, తొట్టం బేడు మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, సురేష్, రవీంద్రారెడ్డి, యాదగిరి, దుర్గాప్రసాద్, రావిళ్ళ మునిరాజనాయడు,ధనంజయులు నాయుడు, దిల్లీబాబు, యాదగిరి, డివినారాయణ, ఖాదర్ బాషా, జిలానీ, పలువురుదళితసంఘ నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మోహరించడం చర్చనీయాంశంగా మారింది.

గ్రామ కంఠ గృహాలు, ప్రభుత్వ భవనాల సర్వే!

- జె.సి. డికె బాలాజీ -15వ ఆర్థిక సంఘం నిధులతో విద్యుత్ చార్జీలు, క్లాప్ మిత్రాల గౌరవ వేతనం-డి పి ఓ రాజశేఖర్‌రెడ్డి

తిరుపతిరూరల్, అక్టోబర్28 ప్రభాతవార్త: గ్రామ కంఠంలోని గృహాలు, ప్రభుత్వ భవనాలు, వాగులు, వంకలు, పాఠశాలలు, ఆట స్థలాలు, రహదారుల సర్వే వివక్షతకు తావు లేకుండా పకడ్బందీగా త్వరితగతిన సర్వే చేయాలని జాయింట్ కల

పక్కాగా విధులకు హాజరై సకాలంలో సమస్యలు పరిష్కరించడానికి చర్యలు

– కోణాపల్లి సచివాలయంను తనిఖీ చేసిన జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి

చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

గ్రామ సచివాలయ ఉద్యోగులు పక్కాగా విధులకు హాజరై ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. యాదమరి మండలం కోణాపల్లి గ్రామ సచివాలయం, పెరియంబాడి పంచాయతీలో నిర్మాణంలో వున్న వెల్‌నెస్ సెంటర్‌ను జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కోణాపల్లి గ్రామ సచివాలయంలో పలు రికార్డులను తనిఖీ చేసి జడ్పీ సిఇఓ అక్కడి సిబ్బందితో సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జడ్పీ సిఇఓ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెరియంబాడి, కోణాపల్లి ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్లను తనిఖీ చేసిన జడ్పీ సిఇఓ తడి, పొడి చెత్త సేకరించి ఎరువును తయారు చేసే విధంను పరిశీలించారు. పెరియంబాడిలో నిర్మాణంలో వున్న వెల్‌నెస్ సెంటర్ పనులను త్వరితంగా పూర్తి చేయాలని జడ్పీ సిఇఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివరాజ్, డిపిఆర్‌సి షణ్ముగరామ్, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తమ బోధన : ఎమ్మెల్సీ

బంగారుపాళ్యం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందించాలని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా తరగతులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యాప్తి కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయన్నారు. విద్యార్థులకు సరళమైన రీతిలో విద్యాబోధన ఉపాధ్యాయులు అందించాలన్నారు. తల్లిదండ్రుల వలె ప్రేమను విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు పంచాలని సూచించారు. దేశ భవిష్యత్తును శాసించే స్థితిలో నేటి ఉపాధ్యాయులు వున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఇఓ నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ మురళీకృష్ణ, సిఆర్‌పిలు సుశీల, ప్రేమలత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనాల వేలంతో రూ.2.12 లక్షలు ఆదాయం

బంగారుపాళ్యం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడ్డ వివిధ వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి 2.12 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు బంగారుపాళ్యం సిఐ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పట్టుబడ్డ ఆరు ద్విచక్రవాహనాలు, ఒక కారుకు బహిరంగ వేలం నిర్వహించారు. అధిక సంఖ్యలో వేలందారులు ఈ వేలం పాటల్లో పాల్గొన్నారు. ఈ వాహనాల వేలం ద్వారా 2.12 లక్షల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్‌ఎన్‌ఫోర్స్‌మెంట్‌అధికారిణి అయిషా బేగం, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తగ్గువారిపల్లి కార్మికులకు యూనిఫాం పంపిణీ

బంగారుపాళ్యం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం సర్పంచ్ వాణిప్రియ యూనిఫాంలను అందజేశారు. కార్మికులతో పాటు గ్రీన్ అంబాసిడర్‌లకు సైతం యూనిఫాంలు, చెప్పులు, నూనె, సబ్బులు, ఇతర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎంపిటిసీహేమచంద్ర, వైకాపామండలకార్యదర్శిరఘుపతిరాజు, వైకాపామైనార్టీనాయకుడుహిద్దుపాల్గొన్నారు.

త్వరితంగా నాడు-నేడు పనులు

పూతలపట్టు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలో జరుగుతున్న నాడు-నేడు పనులను త్వరితంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ గౌరి అధికారులను ఆదేశించారు. ఎంపిడిఓ గౌరి శుక్రవారం పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పూర్తి చేయాలని ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మిద్దిపైనుండి పడి పసికందు మృతి - తల్లికి గాయాలు

పలమనేరు అక్టోబర్ 28 ప్రభాతవార్త :

ఇంటి మిద్దిపైనుండి జారిపడి పసికందు మృతి చెందగా తల్లికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. మెరం గ్రామానికి చెందిన ప్రియా (30) ఇంటి మిద్దిపై తన కుమార్తె ఆరునెలల పసికందుతో ఉండగా ప్రియకు ఒక్కసారిగా మూర్ఛరావడంతో మిద్దెనుండి ఇద్దరూ జారి క్రిందపడడం జరిగింది ఈ ప్రమాదంలో పసికందు అక్కడికక్కడే మృతి చెందగా ప్రియ తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను స్థానిక ప్రభుత్వఆసుపత్రికి తరలించగా వైద్యులు మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

ఎటిఎల్ మారథాన్‌లో పరమహంస విద్యార్థుల ప్రతిభ

శాంతిపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

స్థానిక పరమహంస యోగానంద విద్యార్థులు రూపొందించిన ది రోడ్ రక్ష టీం అనే ప్రాజెక్టు అటల్ ఇన్నోవేషన్ మిషన్, న్యూఢిల్లీలో ప్రతిభ చూపి రాష్ట్రంలోని మొదటి పదిస్థానాల జాబితాలో నిలిచింది. విద్యార్థులు అచ్యుత్ సాయిరాం, సాత్విక్, సయ్యద్ సమీద్‌లు ఈ ప్రాజెక్టును రూపొందించారు. డివైఇఓ చంద్రశేఖర్, డిఎస్ఓ రమణ, ఎపి కాస్ట్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ మోహన్‌రావు యోగానంద విద్యాలయంను సందర్శించి అటల్ ల్యాబ్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు, ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్‌లను అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ఖాతాల్లోకి నగదు జమ : సిడిపిఓ

కుప్పంరూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

కుప్పం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తల ఖాతాల్లోకి కట్టెలు, కూరగాయలు, కాండిమెంట్, రవాణా చార్జీల నగదును జమ చేసినట్లు సిడిపిఓ అరుణశ్రీ తెలిపారు. జూన్ 2022నుంచి సెప్టెంబర్ 2022నెల వరకు వారి బ్యాంకు ఖాతాల్లో ఈనెల 24వతేదిన జమ చేసినట్లు తెలిపారు. సకాలంలో బిల్లులు వారి ఖాతాల్లో జమకావడం పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలుహర్షంవ్యక్తంచేశారు. కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలు తమకు నగదు తక్కువగా జమైందనిపేర్కొంటున్నారని అయితే వారి లబ్దిదారుల సంఖ్యను బట్టి వారికి ఆయా నెలలో ఎన్ని రోజులు భోజనం పెట్టారో అనే వివరాలు సరిగ్గా లెక్కించి వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లు సిడిపిఓ తెలిపారు.

ఓరి దేవుడా.. ఇదేం ఫీ(ప్రా)ట్లు రా బాబూ !!

కుప్పం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

కుప్పం – గెసికపల్లి మార్గంలో తిరిగే ఆర్టీసీ సర్వీసులో శుక్రవారం విద్యార్థులు ఇలా బస్సు వెనుక నిచ్చెనకు వేలాడుతూ ఫీ(ప్రా)ట్లు చేస్తున్న దృశ్యం ఇది. గెసికపల్లి మార్గం నుంచికుప్పం పట్టణంకు వివిధ కళాశాలలు, పాఠశాలలకు విద్యార్థులు ఆర్టీసీ బస్సులో వస్తుంటారు. అయితే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో తిరిగేది ఒకే బస్సు కావడంతో విద్యార్థులు సాహసం చేయరా ఢింబకా అన్న రీతిలో బస్సులకు వేలాడుతూ ప్రమాదకర రీతిలో ప్రయాణం చేస్తున్నారు. ఇది చూసిన విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న మార్గంలో అదనపు సర్వీసు నడపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

చెత్త సంపద తయారీ కేంద్రంను అందుబాటులో తేవాలి

కుప్పం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డులో చెత్త సంపదతయారీకేంద్రాన్నిఅందుబాటులోతేవాలని కుప్పం మున్సిపల్ తెదేపా కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్ కోరారు. శుక్రవారం వారు డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా చెత్త సంపద తయారీ చేస్తే మున్సిపాలిటీకి సైతం ఆదాయం వస్తుందన్నారు. ఈ విషయంగా మున్సిపల్ ఛైర్మన్ డా॥సుధీర్, కమీషనర్ రవిరెడ్డిలను కలసి సమస్యను వివరిస్తామన్నారు.

దివ్యాంగులకు మెరుగైన సేవాలు అందించాలి : ఎంఇవో

వెదురుకుప్పం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

దివ్యాంగ విద్యార్థులకు మెరుగైన సేవాలు అందించాలని మండల విద్యాశాఖాధికారివిజయకుమార్‌చూచించారు. మండలం లోని పచ్చికాపల్లంలోగల భవిత కేంద్రంను శుక్రవా రం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లా డుతూ ప్రభుత్వం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో కల్పిస్తూన్న సేవలు ప్రతి దివ్యాంగ బిడ్డకు అమసరమైన సేవలు అందజేయా లన్నారు. అనంతరం విభిన్న ప్రతిభవంతుల హాజరును అడిగి తెలుసుకున్నారు. భవిత రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిజియోథెర ఫీస్టు, సహితవిద్యాఉపాధ్యాయురాలు శ్యామల, గుణ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు డిపోబస్సులు ఇతర డిపోలకు తరలించొద్దు

పలమనేరు అక్టోబర్ 28 ప్రభాతవార్త :

పలమనేరు డిపోలో ఉన్నబస్సులను ఇతరడిపోలకు తరించొద్దని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులుమరియుసభ్యులుఆర్టీసీ డిపో డిఎం రామకృష్ణాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలమనేరుపరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గతంలో పలమనేరు నుండి బెంగళూరుకు వెళ్ళేందుకు బస్సులు ఉండేవని వాటిని రద్దు చేయడం వల్ల వీకెండ్స్‌లో పలమనేరు నుండి బెంగుళూరు వెళ్లేందుకుబస్సులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధ్యక్షకార్య దర్శులుసుబ్రమణ్యంపిల్లే, నరసింహులు, నారాయణ, పొమ్మడి, శ్రీపురంసీతారామయ్య, పి.పి.ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఉచిత కంటి వైద్యం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

గంగాధర నెల్లూరు అక్టోబరు 28 ప్రభాత వార్త:

మండల పరిధిలోని వెజ్జుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పి.నారాయణ రెడ్డి పుత్తూరు వారి గుర్తుగా ఆదివారంమండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచ్ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. తిరుపతి అరవింద్ ఆసుపత్రి వైద్యులచే కంటికి సంబంధించిన పలు రకాల వ్యాధులకు చికిత్సలు చేయడమే కాక అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తలిపారు. ఈ శబిరానికి వచ్చే కరోన నిబందనలతో పాటు తమ ఆధార్ కార్డును తప్పకుండా తీసుకురావాలన్నారు. ఈ శిభిరాన్ని మండలంలోని కంటి వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రిపబ్లిక్ పెరేడ్‌కు ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక

చిత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా ట్రైనింగ్ సెంటర్ నందు 35 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి (సిఎటిసి-8) క్యాంపును కమాండింగ్‌ఆఫీసర్‌కల్నల్‌అజయ్‌బస్‌నెట్, డిప్యూటీ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రంగనాథన్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి హాజరైన 250 మంది ఎన్‌సిసి క్యాడెట్లనుద్దేశించి వారు మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో రిపబ్లిక్ డే పెరేడ్ సంబంధించి ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు ప్రసాద్‌రెడ్డి, రమేష్, గిరిధర్‌నాయక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అంతటా రాష్ట్రీయ ఏకతా దివస్ 2కె3కె రన్

చిత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

ప్రతి పాఠశాలలు, కాలేజీ, యూత్ క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్, క్రీడాకారులు అక్టోబరు 31న నేషనల్ యూనిటీ డే రన్ (రాష్ట్రీయ ఏకతా దివస్) సందర్భంగా జిల్లా అంతటా 2కె/3కె రన్ నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఆదేశించినట్లు చీఫ్ కోచ్ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నెహ్రూ యువజన కేంద్ర, విద్యాశాఖ, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ కళాశాలల ప్రిన్సిపాల్స్, హెడ్‌మాస్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్‌టీచర్స్, ఎంఇవో, ఎంపిడివోల సమన్వయంతో నిర్వహించాలని సూచించినట్లు పేర్కొన్నారు.

వికాస్ జాబ్ మేళాలో 86మంది ఉద్యోగాలకు ఎంపిక

కుప్పం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

స్థానిక వికాస్ డిగ్రీ కాలేజ్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంకు విశేష స్పందనలభించినట్లుకళాశాలఛైర్మన్ డా॥ ఎం.మంజు నాథ్‌బాబు తెలిపారు. మొత్తం 210మంది నిరుద్యోగులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కాగా 86మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. ఆల్‌సెక్ టెక్నాలజీస్, శ్రీరాంఫైనాన్స్, ఇన్ఫోసిస్, అసెంచూర్ తదితర కార్పోరేట్ సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, వైస్ ప్రిన్సిపాల్ సోమశేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు రాయితీ డ్రిప్ పరికరాలు పంపిణీ

రామకుప్పం, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

మండలంలోని బళ్ల పంచాయతీలో ఉద్యానవన శాఖచే రైతులకురాయితీతో బిందుసేద్య పరికరాలను ఉద్యానవన అధికారి డింపు ప్రియ, ఆర్‌బికె అధికారి ఆసిఫ్ డిసిఓ మోహన్‌పంపిణీచేశారు. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు రైతులకు రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. పరికరాలు అవసరమైన రైతులు తమ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బోరు సర్వేసు, ఫోన్ నెంబరుతదితరవివరాలుఅందించిరిజిస్ట్రేషన్‌చేయించుకోవాలనికోరారు. ఐదుఎకరాలులోబడి ఉన్నవారికి90 శాతంరాయితీ అందించడం జరుగుతుందన్నా రు. రైతులుసద్వినియోగం చేసుకోవాలని వివరాలకు రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

ప్రజలకు జవాబుదారీతనంగా విధులు

గుడిపాల, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

ప్రజలకు జవాబుదారీతనంగా విధులు నిర్వర్తించాలని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గుడిపాల ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలు రికార్డులను తనిఖీ చేసిన జడ్పీ ఛైర్మన్ అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉపేంద్ర జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

కల్లిపేడులో ఫ్యామిలీ హెల్త్ సెంటర్ ప్రారంభం

నాయుడుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

నాయుడుపేట మండలం కల్లిపేడు సచివాలయంలో శుక్రవారం డాక్టర్ వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ కార్యక్రమాన్ని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ప్రారంభించారు. గొట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయిప్రతాప్ గర్భిణులకు, బాలింతలకు, దీర్ఘకాలిక వ్యాధులు గల రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీపీని ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణవేణి, ఏఎంసీ ఛైర్మన్ ఒట్టూరు రాధ, వైసీపీ నాయకులు ఒట్టూరు కిషోర్ యాదవ్, అత్తికాయల శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేవీ గోపాల్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ

సూళ్లూరుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థ ఆధ్వర్యం లో ఆచార్య ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ 85వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు స్వెటర్లను పంపిణీ చేశారు. చలికాలంలో పారిశుధ్య కార్మికులు వేకువజాము నుంచి తమ విధుల్లో పాల్గొంటారని, వారికి తమ వంతు సాయంగా చలికి తట్టుకునేందుకు స్వెటర్లు అందజేస్తున్నట్లు సేవాసంస్థ నిర్వాహకులు ఎంఎం చంద్రబాబు తెలిపారు. ఈ పంపిణీని మున్సిపల్ వైస్ ఛైర్మన్లు చిన్ని సత్యనారాయణ, పోలూరు పద్మ, కమిషనర్ నాగిశెట్టి నరేంద్రకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి అశోక్‌కుమార్, అలవల భాస్కర్, వాకిచర్ల సాయినాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవలచుకోవాలి

నాయుడుపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవరచుకొని చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రయత్నిం చాలని రోటరీ క్లబ్ జిల్లాగవర్నర్‌ఒమ్మినసతీష్‌బాబు అన్నారు. శుక్రవారం అధికార పర్యటన లో భాగంగా సూళ్లూరుపేట రోటరీ క్లబ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట రోటరీ క్లబ్ మెరుగైన పనితీరు కనబరుస్తుందన్నారు. సేవా కార్యక్రమాల్లో ముందుండి ప్రజలకు సాయం చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బహుమతులు పొందిన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే కొంతమంది ఉపాధ్యాయులను, ఇంజినీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్‌అధ్యక్ష కార్యదర్శులుఆరణివిజయభాస్కర్‌రెడ్డి, దువ్వూరుసుబ్రహ్మణ్యంరెడ్డి, వేనాటి ధనంజయరెడ్డి, డాక్టర్ సాయిబాబా, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, శ్రీరాములుయాదవ్, జానకి తదితరులు పాల్గొన్నారు.

నేడు తడ ప్రాంతంలో విద్యుత్ కోత

తడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

తడ మండలంలోని రైల్వేలైను తూర్పు వైపు గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని సంబంధిత ఏఈ మురళీ తెలిపారు. తడ సబ్‌స్టేషన్ నుంచి భీములవారిపాలెం సబ్‌స్టేషన్ దాకా కొత్త లైన్లు వేస్తున్న కారణంగా ఈ కోత విధిస్తున్నామని, తడ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం, తడకుప్పం, తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని నడిమికుప్పం, అనపగుంట, పూడి పంచాయతీ పరిధిలోని పూడికుప్పం, పలు కాలనీల వాసులు తమకు సహకరించాలని పేర్కొన్నారు.

ఈ క్వారీ మాకొద్దు... గ్రామస్థుల తిరస్కరణ

ఓజిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

ఓజిలిమండలంఆరిమేనిపాడుగ్రామంలో శుక్రవారం తిరుపతి రెవెన్యూ జిల్లా అధికారులు గ్రామస్థులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రభుత్వ భూములు 200 ఎకరాలకు పైగా ఉన్నాయని, అక్కడ క్వారీ నిర్వహిస్తే అభ్యంతరాలు ఉంటే తెలపాలని గ్రామస్థులతో మైనింగ్, రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్థుల పశువులు, మేకలు, గేదెలు, గొర్రెలు మేపుకునేందుకు అవకాశం లేదని, ఈ భూములే తమకు దిక్కంటూ అధికారుల మ ఉందు గ్రామస్థులు మొరపెట్టుకున్నారు. క్వారీ మంజూరు చేస్తే బ్లాస్టింగ్ జరపడం వల్ల భారీ ఆస్తినష్టం, కాలుష్యం, ప్రాణనష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ నిర్వహించిన యజమానులు 100 అడుగులు లోతుకు పైగా గోతులు తీసి వదిలి వెళ్లిపోవడం వల్ల గుంటల్లో మూగజీవాలు పడి చనిపోతే రైతులు నష్టపోతారని, ఎంతమాత్రం ఇవ్వడానికి లేదని రైతులు భీష్మించారు. ప్రజాభిప్రాయంతోనేముందుకుజిల్లారెవెన్యూఅధికారి ఎం.శ్రీనివాసరావు, రాజశేఖర్ ప్రజలు కోరుకుంటేనే ప్రజలు కోరుకుంటేనే క్వారీకి అనుమతులు ఇస్తామని ప్రజాభిప్రాయంలో రైతులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఉన్నతాధికారుల దృష్టికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఐదు హెక్టార్లు భూమిలోనే క్వారీ నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ దరఖాస్తుపై ఉన్నతాధికారులఆదేశాలమేరకుప్రజాభిప్రాయసేకరణ నిర్వహించామని తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్థుల వివరాలను సేకరించిపై అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈసమావేశంలోజడ్పీటీసీసభ్యులుగుంటమడుగు రవీంద్రరాజు, ఎంపీటీసీ సభ్యులు రఘురామరాజు, సర్పంచ్ పోలయ్య, సుకుమార్‌రాజు, మైనింగ్ అధికారులు ప్రియాంక సుధ, తహసీల్దార్ డి.లాజరస్, ఆర్ఐ ప్రియాంక, వీఆర్ఓతిరుపాలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

తూర్పు కనుపూరులో ప్రజాభిప్రాయ సేకరణ

చిల్లకూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త :

మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో సర్వేనెంబర్ 268-పిలో 6.872 హెక్టార్ల సిలికా శ్యాండ్‌ను సా మ్మరోకో ఇండస్ట్రీ సిలికామైన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నుండి టెండర్లు ద్వారా తీసుకొని శుక్రవారం డిపిఆర్‌ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు, ఎన్‌జిఓస్ అధికార్లు సమక్షంలో ప్రజాభిప్రాయ సేవకరణ నిర్వహించారు. సిఎస్‌ఆర్ యాక్ట్‌కింద అమలౌత్ను విధివిధానాల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధీ తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అదే విధంగా మోమిడి గ్రామంలోని సర్వేనెంబర్ 440లో వేమాలమ్మ సిలికా మైన్‌కి కూడా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు అధికారులు రావడంతో వేమాలమ్మ సిలికా మైన్ ఏర్పాటు చేస్తే దాదాపు 3 వందల మంది రైతులు నష్టపోతారని రైతులు అడ్డుకున్నారు. దీంతో అదికారులు వెనుదిరిగారు. డిపిఆర్‌ఓ శ్రీనివాసులు మాట్లాడుతు వేమాలమ్మ సిలికా మైనుకు సంబంధించి రైతులకు ఏలాంటి నష్టం జరగకుండా సరైన నివేదిక ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో గూడూరు ఆర్‌డిఓ మురళీకృష్ణా, తహసిల్దారు స్వర్ణ

తెలుగుదేశంపార్టీ నాయకుని మృతికి నివాళులు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

నియోకవర్గ తెలుగుదేశంపార్టీ క్రిస్టియన్ సెల్ నాయకులు సంపత్ కుమార్ ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన విషయం విదితమే. ఈనే పథ్యంలో శుక్రవారం మృతదేహానికి నాయకులు పోస్టుమార్టం నిమిత్తం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో సంతాపం ఏర్పాటుచేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సంపత్‌భౌతిక కాయంపై తెలుగుదేశంపార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, రవీంద్రనాయుడు, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, చక్రాల.ఉష, రేణుకాదేవి, శ్రీలక్ష్మి, సుమతి మునిరాజనాయుడు, చెంచయ్య నాయుడు,కంటారమేష్‌లునివాళులు అర్పించారు. అనంతరం ఆయన భౌతిక కాయాన్ని కాసా గార్డెన్ సమీపం లోఉన్న లూథరన్‌చర్చిలో ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఖననం చేశారు. ఓమంచి తెదేపా నాయకున్ని పోగొట్టుకున్నా మని బొజ్జల సుధీర్ రెడ్డి కన్నీ టి పర్యంతం అయ్యారు.

రూ.68లక్షలతో నాడు నేడు పనులకు భూమిపూజ

తొట్టంబేడు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

మండలంలోని కొణతనేరి, పిల్లమేడు, చోడవరం హరిజనవాడ గ్రామాల్లో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా రూ.68లక్షల వ్యయంతో చేపట్టిన నాడు నేడు పనులకు తొట్టంబేడు మండల ఇన్ఛార్జి బియ్యపు పవిత్రారెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా భావిస్తూ, ఓవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉన్నంనిర్మల, పార్టీ నాయకులు వాసుదేవనాయుడు, సర్పంచ్ బాలాజీనాయుడు, పిల్లమేడు సర్పంచ్ మణి, చోడవరం సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎంపిటిసి కాంతమ్మ, చోడవరం ఎంపిటిసి వేమాలయ్య, రమణయ్య నాయుడు, సుధాకర్‌రెడ్డి, హరినాయుడు, భాస్కర్, భాస్కర్ నాయుడు, భాస్కర్‌రెడ్డి, గురవయ్య, జగదీష్, భాను ఎంఈవో భారతీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

విద్యాభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఆర్జేడి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని కాసా గార్డెన్‌లో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటిసి)లో పాఠశాలల్లో అమలవుతున్న విద్యేతర సంబంధిత కార్యక్రమాల పర్యవేక్షణపై వెలుగు ఎంపిఎంలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, కడప జిల్లాల నుంచి విచ్చేసిన 74మంది ఏపిఎంలకు రెండోవిడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాడు నేడు కార్యక్రమంలో అధునాతన మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్న విద్యాకానుక, అమ్మఒడి, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమ ంలో తిరుపతి డిఈవో డాక్టర్ శేఖర్, ఈటిసి వైస్ ప్రిన్సిపల్ విద్యారమ, ఈఈ రవీంద్రబాబు, సిఎంవో గుణశేఖర్‌రెడ్డి, ఏఎంఒ శివశంకరయ్య, ఎంఈవో భువనేశ్వరి, ప్రదానోపా ధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అద్భుతం సైకత శివలింగం

-కార్తీక దీపంతో పరమపవిత్రం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న దేవాలయమైన ముత్యాలమ్మ దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని బంకమట్టితో సైకత శివలింగాన్ని తయారుచేసి చేట్టారు. స్వామి వారి ఎదురుగా త్రిశూలం గుర్తులో ప్రత్యేకంగా పూలతో రూపొందించికార్తీకదీపాలువెలిగించారు.శుక్రవారంసందర్భంగా పలువురు భక్తులువిశేషసంఖ్యలోహజరైకార్తీకదీపాలువెలిగించిఅమ్మవారినిదర్శించుకుని మొక్కులుతీర్చు కున్నారు.

శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐపై ప్రైవేటు కేసు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూయాదవ్‌పై పట్టణంలోని శ్రీరామనగర్‌కాలనీకి చెందిన వి.ధనలక్ష్మీ శుక్రవారం శ్రీకాళహస్తి కోర్టులో ప్రైవేటు కేసు ఫైల్ చేసారు.కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.గత నెల 29న రాత్రి 10:45 గంటలకు సిఐ తమ వ్యాపారసంస్థ వద్దకు వచ్చి తనపై అమానుషంగా వ్యవహరించి తనపై నడివీధిలో దాడి చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాయపనేని గజేంద్ర మరి కొందరు న్యాయవాదులు కేసు ఫైల్ చేసినట్లు తెలిసింది. వారం రోజుల పాటు సిఐ జరిపిన దాడికి సంబంధించిన వీడియో వైరల్ అయ్యింది. అయితే తమకు జరిగిన అన్యాయంపై న్యాయం జరగలేదు కాబట్టి ప్రైవేటు కేసు వేస్తున్నట్లు బాధితులు పేర్కొన్నారు.

గుండెపోటుతో బస్సు డ్రైవర్ మృతి

-బస్సును ఆపి ప్రయాణీకులను కాపాడిన వైనం

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

విధి నిర్వహణే దైవంగా భావించి ఉద్యోగం చేస్తున్న ఓ డ్రైవర్ శుక్రవారం బస్సు డ్రైవింగ్ చేస్తుండగా గుండెనొప్పి వచ్చింది. అయితే ముందుగానే గుర్తించిన డ్రైవర్ మేర్లపాక సమీపంలో బస్సును రోడ్డు పక్కకు తిప్పాడు, అక్కడ బస్సు ఆపాడు, అప్పటికే గుండెపోటు ఎక్కువ రావటంతో స్టీరింగ్‌పైనే వాలిపోయాడు.తన ప్రాణం కన్నా ప్రయాణీకుల భద్రతే లక్ష్యంగా భావించాడు. శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలో పల్లెవెలుగు బస్సులో పని చేస్తున్న డ్రైవర్ బోయిన చెంచుకృష్ణయ్య (52) విధి నిర్వహణలో ఆశువు బాసాడు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు 40మంది ప్రయాణీకులతో తిరుపతి నుంచి బస్సు బయలుదేరింది. ఏర్పేడు మండల కేంద్రం దాటిన వెంటనే డ్రైవర్ చెంచుకృష్ణయ్య తీవ్ర చాతీ నొప్పి రావటంతో అస్వస్థతకు గురయ్యాడు. చాతీనొప్పివచ్చినా లేక్క చేయక బస్సును రోడ్డు పక్కన పార్కింగ్ చేసి స్టీరింగ్‌పై వాలిపోయాడు.108లో శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.ఆర్‌టిసి డిపో మేనేజర్ రాజవర్ధన్‌రెడ్డి, తిరుపతి వన్‌డిపోమేనేజర్ బాలాజి కంట్రోల్ వైడికుమార్, వైయస్ మణి,బాలాజి, కండక్టర్లు జెపి రమణ,మణి తదితరులు ఏరియా ఆసుపత్రిలో నివాళులర్పించారు.

సేతునేడు నాగులచవితి పెద్దశేష వాహనం

తిరుమల,అక్టోబర్ 28 ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలకొండపై శనివారం రాత్రి శ్రీనివాసుడు ఏడుతలల పెద్దశేషునిపై విహరించనున్నాడు. దీపావళి పర్వదినం ముగిసిన నాల్గవరోజు చవితి ఘడియల్లో సాయంత్రం 7గంటలకు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామిపెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు.

రూ.54లక్షలతో నూతన పార్కింగ్ షెడ్డుప్రారంభం

తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి ఉద్యోగుల సౌలభ్యం కోసం, వారి వాహనాలను అలిపిరి వద్ద పార్కింగ్ చేసేందుకు వీలుగా నూతనంగా నిర్మించిన షెడ్డును శుక్రవారం అందుబాటులోకి తీసుకువచ్చారు.54లక్షల రూపాయలు నిధులతో అధునాతనంగా నిర్మించిన ఈ పార్కింగ్ షెడ్డు ప్రారంభోత్సవం లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం,సిఇ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ పార్కింగ్ సదుపాయం ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు

ఫార్మాకాలజీ విభాగం 2వ వార్షిక జాతీయ సదస్సు

తిరుపతినగరం,అక్టోబర్ 28 ప్రభాతవార్త :

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఫార్మాకాలజీ విభాగంచే క్లినిక్ ఫార్మాసీ ప్రాక్టిస్‌లో ఇన్నోవేషన్ మరియు అకడమిక్ ప్రాక్టిస్ పార్ట్‌నర్‌షిప్ కోసం అవకాశాలు అనే జాతీయ సదస్సును నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ వెంగమ్మ, డాక్టర్లు కె.ఉమామహేశ్వరరావు, అపర్ణబిట్లా, శివరామకృష్ణ, రాజనాథ్‌లు సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంగమ్మ మాట్లాడుతూ క్లినికల్ ఫార్మాసిస్టు వారి పాత్ర హాస్పిటల్‌లో వున్న రోగులకు ఎక్కువగా వుందిన్నారు. మన దేశంలో కూడా క్లినికల్ ఫార్మాసిస్టు వారికి ప్రాముఖ్యత పెరిగిందని, రెండు రోజుల పాటు జరిగే సదస్సుకు సంబంధించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఫార్మకాలజీ వైద్యులు మరియు సెవెన్‌హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి స్మృతి ఇరానికి ఘన స్వాగతం

రేణిగుంట, అక్టోబరు 28 ప్రభాతవార్త:

కేంద్రమంత్రి స్మృతి ఇరానికి రేణిగుంట విమానాశ్రయంలో శుక్రవారం ఘన స్వాగతం లభించింది. సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆమెకు తిరుపతి ఎంపీ గురుమూర్తి, బీజేపీ రాష్ట్ర నేత భానుప్రకాష్‌రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎంపీ గురుమూర్తి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. అనంతరం ఆమె రోడ్డు మార్గంలో శ్రీకాళహస్తి బయలుదేరి వెళ్లారు.

అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుచానూరు,అక్టోబర్ 28 ప్రభాతవార్త:

తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.వీరిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ దంపతులు,అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ,రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కే.రోజాలు వేర్వేరుగా దర్శించుకున్నారు.వీరికి ఆలయం వద్ద అధికారులు ఘన స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం వేద మండపం వద్ద వేదాశీర్వచనం,అమ్మవారి తీర్థ ప్రసాదాలు,శేష వస్త్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, సూపరింటెండెంట్ శేషగిరి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు ప్రసాద్,అశోక్,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళను పోలీసులకు అప్పగింత

పుత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామంలో శుక్రవారం ఉదయం నుంచి ఓ మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండడం గ్రామస్థులు గుర్తించారు. ఆమెను విచారించగా సరైన సమాధానం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు.

పోలీసులూ ప్రజల్లో ఒకరే!

శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త :

పోలీసులూ ప్రజల్లో ఒకరే అని శుక్రవారం పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో అధికారులు వివరించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలు ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా డివైయస్‌పి విశ్వనాథం, మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్,ఆర్‌డిఓ రామారావు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్క చేయక ఆశువు బాసిన వారికి పోలీసుల కవాత్తుతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో అధికారులతో పాటు ట్రాఫిక్‌కు చెందిన రియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి ఆవు మృతి

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 28 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి మండలంలోని గ్రామాల్లో కొద్ది పాటి వర్షాలకే జన జీవనమే కాకుండా పశువుల జీవితాలు కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీకాళహస్తికి కూత వేటు దూరంలోని నారాయణ పురం గ్రామంలో చేతికందే విద్యుత్ తీగలు మూగజీవాలకు మృత్యు గీతం పాడాయి. శుక్రవారం కురుస్తున్న వర్షాలతో ఓ పాడి ఆవు విద్యుత్‌షాక్‌తో మృత్యువాత పడింది.ఎన్ని సార్లు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆన్ ఆప్ స్విచ్ లేని కారణంగాప్రమాదాలు జరుగుతున్నాయని మొరబెట్టుకున్నా పట్టించుకోక పోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఈనేపథ్యంలో గ్రామానికి చెందినంరైతు పేద్దేసిగారిచినమునిరెడ్డికి చెందిన ఆవు చనిపోయింది.కుటుంబ పోషణకు సహకరిస్తున్న పాడి ఆవు మృతి చెందటంతో మునిరెడ్డి కుటుంబం కలత చెందింది.

సంపత్‌కు నివాళులు:

శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త :

నాగుల గుంటలో నివాసముంటున్న తెలుగుదేశం నాయకుడు ఎసిసి సెల్ ప్రతినిధి సంపత్ మృతి చెందారు.ఆయన మృతదేహానికి శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తన అనుచరులతో కలసి నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సంపత్ ఆత్మకు శాంతి కలగాలన్నారు. సంపత్ మృధుస్వాభావి అని ప్రశంసించారు. సంతాపం తెలిపిన వారిలోసిపిఐనాయకులుగురవయ్య,పులిశ్రీకాంత్,కత్తిరవి,కంఠాఉదయ్, సరసింహులు, తేజ పాల్గొన్నా రు.

రైలు నుంచి జారి పడ్డ మహిళ

శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి మండలం ఎల్లకారు రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి ఓ మహిళ జారి పడినట్లు అందిన సమాచారం మేరకు వెంటనే 108 సిబ్బంది అక్కడకు చేరుకొని రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న మహిళలను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స జరిపి తిరుపతి రుయాకుతరలించారు. కేసునురైల్వేపోలీసులువిచారణ జరుపుతున్నారు.

అంగన్‌వాడి కేంద్రానికి భూమి పూజ

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :

ఏర్పేడు మండలంలోని గోవిందవరం పంచాయతీ బిసి కాలనీలో అంగన్ వాడి కేంద్ర భవనానికి భూమి పూజలను జరిపారు. మండల ఇన్‌చార్జి గున్నేరు కిషోర్‌రెడ్డి సారధ్యంలోభూమి పూజలు జరిపారు.ఈ సందర్భంగా గున్నేరి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పరిపాలనలో ఏర్పేడు మండలంను పారిశ్రామికంగా తీర్చి దిద్దుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృషి అనిర్వచనీయం అన్నారు. గ్రామాల్లో అభివృద్ధియే అజెండాగా శాసనసభ్యుడు పని చేస్తున్నారన్నారు. విద్యాపరంగా,పారిశ్రామిక రంగంలో ఆయన సాధిస్తున్న ప్రగతి పరిపాలనకు నిదర్శనం అన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమాల్లో కిషోర్‌రెడ్డితో పాటు జడ్‌పిటిసి కావేరి తిరుమలయ్య,వైస్ ఎంపిపి జమల శ్రీనివాసులు, ఏర్పేడు మండల ఉపాధ్యక్షులు రాజారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మంచు సురేఖ, ఏర్పేడు మండల నాయకులు కునాటి రమణయాదవ్, బత్తిశెట్టి,లోకనాధం రెడ్డి, రాందాస్, మడిబాక సర్పంచ్ కరిముల్లా, గోవిందవరం ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, ఎ.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : ఎంపిపి

చంద్రగిరి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

క్రీడలలో రాణిస్తే ఉజ్వలమైన భవిష్యత్తు లభించగలదని ఎంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి అధ్యక్షతన అండర్ 14-17 రెండు రోజుల ఖో ఖో, కబడ్డీ, యోగా, టెన్నికాయిట్, వాలీబాల్, క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంలో దోహదపడగలవన్నారు. అదేవిధంగా డివైఈఓ ఆనందరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ పౌరులుగా ఎదగడంలో క్రీడలు సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపి జిల్లా పిఈటిలు, పిడిల ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం రెడ్డి, జాయింట్ సెక్రటరీ మునిశేఖర్, పిడిలు మదన్‌మోహన్, సక్కర్ నిరంజన్ రెడ్డి, శ్రీనివాసులు ఆచ్చారి, ప్రభాకర్ రావు, కిరణ్, భానుప్రసాద్, జ్యోతిలక్ష్మి, సురేష్, రామకృష్ణ, దేవిక, తదితరులు పాల్గొన్నారు.

ఆరేటమ్మ ఆలయంలో అన్నదానం

పుత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలో వెలసిన గ్రామదేవత శ్రీ ఆరేటమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగేఆలయఆవరణలోఅన్నదానం కార్యక్రమంనిర్వహించారు. ఉభయ దాతలు గా పుత్తూరు పట్టణానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి, సుభాషిణి దంపతులువ్యవహరించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నా రు.

వైభవంగా నాగాలమ్మ ఆలయ దేవాలయం మహా కుంభాభిషేకం

పుత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణం రైల్వేక్వార్టర్స్‌లో నూతనంగా నిర్మించిన నాగాలమ్మ ఆలయ మహా కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకస్వామి, మానసాదేవి అమ్మవారు, సుబ్రహ్మణ్యస్వామి, నాగదేవతలు ప్రతిష్టించారు. ఉదయం నుంచి ఆలయ ఆవరణలో విఘ్నేశ్వర పూజ కలస స్థాపన, గణపతి హోమం పూజలు చేశారు. అలాగే స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరనలు చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 40 రోజుల పాటు ప్రసాదాలు అందించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. భక్తులు స్వామివారికి అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

ప్రకృతి సేద్యం అందరికీ ఆరోగ్యం

పుత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త:

ప్రకృతి సేద్యం శ్రేయస్కరమని సేంద్రియ ఎరువులతోనే పంటలను సాగు చేయడంతో అధిక దిగుబడులతో పాటు ఆరోగ్యకర పంటలను ప్రజలకు అందించవచ్చని డీపీఎం మునిరత్నం సూచించారు. శుక్రవారం పుత్తూరు మండలంలోని సిరుగు రాజుపాళెం పంచాయతీ దిగువగూళూరు గ్రామంలో రైతు విజయలు, శ్రీవాణి దంపతులు చేపడుతున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని అధికారులతో పాటు 15 మందితో పాటు కూడిన రష్యన్ బృందం పరిశీలించింది. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ చంద్రశేఖర్, రైతు సాధికారిక సంస్థ ఎంసీఏ శ్రీవాణి, ఐసీఆర్పీలు నిరోష, సుహాసిని, నీలమ్మ, సురేష్ పాల్గొన్నారు.

దిశ చట్టాలపై అవగాహన

కేవీబీ పురం,అక్టోబరు 28 ప్రభాతవార్త:

గ్రామాల్లో గంజాయి, నాటు తుపాకులు, సైబర్ దొంగతనాలు సంఘటనలు జరగకుండా వారిపై ప్రత్యేక చర్యలుచేపట్టాలని మండల సచివాలయ మహిళా పోలీసులు పలు సూచనలు అందించారు. మండల కేంద్రమైన పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సమీక్ష సమావేశం సీఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్క మహిళ్ళా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని ఎవరైనా చిన్నకర కార్యక్రమాలకు పాల్పడితే వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు దిశ చట్టాలపై అవగాహన కల్పించారు. సచివాలయ పరిధిలోని గ్రామాల్లో మహిళా పోలీసులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి విధి నిర్వహణలో చేపట్టాలని శాంతికి బంధం కలుపుకున్న చూడాలని పలు సూచనలు అందించారు. ఆర్ఎస్ సచివాలయ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బడి టైం తరువాత ఆలస్యంగా ఇంటికి చేరుతున్నారని, అందు వల్ల బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐ దృష్టికి తీసుకురావడంతో తల్లిదండ్రులతో కలవాలని ఆయన సూచనలు ఇచ్చారు. సీఐ రమేష్‌బాబు, 19 మంది మండల సచివాలయ మహిళా పోలీసులు, ఏఎస్ఐ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతుడిని గొప్ప పదవి వరించింది

- అంబేడ్కర్ స్టార్ కృష్ణ

రేణిగుంట, అక్టోబరు 28 ప్రభాతవార్త:

అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేడ్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రేణిగుంట తహసీల్దార్ శివప్రసాద్‌ను శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శాలువ, కిరీటంతో సత్కరించి బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించే రేణిగుంట తహసీల్దార్ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం రేణిగుంట మండల ప్రజలందరికి గర్వకారణమని కొనియాడారు. సమర్థవంతంగా పని చేస్తున్న తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మునికృష్ణ, దిలీప్, మండల సర్వేయర్ సురేష్‌లను కృష్ణ శాలువతో సత్కరించారు. కార్యక్రమంలోడాక్టర్ జనార్ధన్, హైకోర్టు అడ్వకేట్ పేరూరి మునిరెడ్డి, అంబేడ్కర్ బహుజన సంఘం నాయకులుగాలిరవి,చలపతి, శ్రీనివాసులు, సుబ్బయ్య, ప్రవీణ్, చంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ఎన్.వర్మను సన్మానించిన డా॥వై.ప్రవీణ్

తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 28 ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు ఎంఆర్ ఎన్.వర్మను ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జేఏసి చైర్మన్ డా॥యలమంచిలి ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక మహతి కళాక్షేత్రం నందు సంకల్ప సేవా సమితి నిర్వహించిన అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్మను ప్రవీణ్ తన మిత్ర బృందంతో కలిసి గజమాల,దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

కార్తీకదీపోత్సవం, శ్రీనివాససేతు పై సమీక్ష

తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి ఆధ్వర్యంలో నవంబర్ 7న యాగంటి క్షేత్రంలో, 14న విశాఖపట్నంలో నిర్వహించే కార్తీకదీపోత్సవాలపై టిటిడి ఇఓ ధర్మారెడ్డి సమీక్షించారు. అలాగే తిరుపతిలో మూడోదశ పనులు జరుగుతున్న శ్రీనివాससేతుపై అధికారులతో సమీక్షించి త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
I.P.NO 20 OF 2021

Between:
N.Harinatha Gupta ...Petitioner
And
T.S.Kishore and another ...Respondents

NOTICE TO 1ST RESPONDENT

T.S.KISHORE,S/o Late T.Sridhar, Hindu,a

బ్యారేజికి శ్రీనివాసులురెడ్డి పేరు పెట్టడంతో కోటలో సంబరాలు

కోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త : దివంగత మాజీమంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరును నెల్లూరు బ్యారేజికి నామకరణం చేయడం పట్ల కోటలో శుక్రవారం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి కేకు కట్ చేసి కార్యకర్తలు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌డీసీసీబీ మాజీ వైస్ ఛైర్మన్ నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పెల్లేటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు బ్యారేజికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు పెట్టడం చారిత్రాత్మకమైన నిర్ణయమని చెప్పారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలుగుగంగ కాలువకు రూపకర్త అని చెప్పారు. 1972 నుంచి 1989 వరకు ఎమ్మెల్యేగా, వివిధ మంత్రి పదవులను చేపట్టి రాష్ట్రంలో రోడ్లు, పాఠశాలలు, వంతెనలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ హాళ్లు, తుఫాన్ షెల్టర్లు, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయారని చెప్పారు. అలాంటి మహానేత శ్రీనివాసులురెడ్డి పేరును నెల్లూరు బ్యారేజికి పెట్టడం సంతోషకరమని చెప్పారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, తిరుపతి వైసీపీ పార్లమెంటు నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు షేక్ మొబిన్‌బాషా, యస్దాని, రఘురామిరెడ్డి, అల్లం రమణయ్య, కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వాకా విజయభాస్కర్‌రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తీగల సురేష్‌బాబు, రాయపు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని శ్రీనివాసులురెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వలస వచ్చేందుకు ఒప్పుకోండి

- ఇరకం కుప్పం జాలర్లు -పక్క వాళ్లకు ఇబ్బందుల్లేకుండా పరిష్కరిస్తా
- ఎమ్మెల్యే సంజీవయ్య - జఠిలంగా మారుతున్న జాలర్ల సమస్య

తడ, అక్టోబర్ 28 ప్రభాతవార్త : చుట్టూ ఉప్పునీళ్లు, మధ్యలో ఉన్న తడ మండలం ఇరకందీవి జాలర్లు జాతీయ రహదారి పక్కనున్న పూడి కుప్పం వద్దకు వలస వచ్చేస్తామని గత రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. ఈ సమస్య కొంత జఠిలంగా మారింది. పూడికుప్పం వద్ద స్థలంలో ఇరకం కుప్పం వారు ఇళ్లు కట్టుకుంటామని చెప్తున్నారు. ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు ఇప్పించి ఇళ్లు కట్టించాలని వారి ఆలోచనగా ఉంది. అయితే ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడంతో శుక్రవారం గడప గడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను బాధితులు కలిసి పరిష్కారాన్ని కోరారు. పూడికుప్పంలో ఇరకం దీవికి చెందిన 200 మందికి పైగా జాలర్లు, మహిళలు ఎమ్మెల్యేతో మాట్లాడారు. మూడు పడవలపై వారు ఇరకం దీవి నుంచి తరలివచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. అయితే దీనికి కొంతమంది రాజకీయరంగు పులుముతున్నారని ఎమ్మెల్యే ఇరకందీవి వాసుల తో చెప్పారు. సామరస్యంగా, ఇతరులకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొందరి మాటలు విని వివాదం పెంచవద్దని హితవు పలికారు. ఇరకం దీవిలో కనీస సౌకర్యాలు లేని కారణంగా పులికాట్ సరస్సులో చేపలు, రొయ్యలు ఇంత కుముందులాగాదొరక్కపోవడం వంటి సమస్యలతోనేగ్రామంవిడిచి వస్తున్నామని, ఇందులో రాజకీయం లేదని వారు ఎమ్మెల్యేతో చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో గడప గడపకు కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగించుకొని వెనక్కి మళ్లారు. మొత్తంమీద ఇరకం దీవిలోని తిరువెంకటనగర్ కుప్పానికి చెందిన 350 కుటుంబాలకు పైగా జాలర్లు ఈ ఊరు విడిచి వచ్చేస్తామంటూ కొంతకాలంగా చేస్తున్న ప్రయత్నాలు ఏ వైపు దారితీస్తాయో అన్నది స్పష్టం కావడం లేదు.

అర్హత వున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు

- కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త: పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు మొదటి దశ ప్రక్రియ అక్టోబర్ 1 నుండి నవంబర్ 7వ తేదీ వరకు జరుగుతుందని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో నమోదు చేసుకొన్న ఓటర్లు చెల్లవని ఈ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కొత్తగా ఓటర్లు ఓటు నమోదు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఫారం 18, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఫారం 19ని నింపి దరఖాస్తులను నివాస చిరునామా ఆధారంగా ప్రభుత్వం నిర్దేశించిన మండల కార్యాలయాలు, ఆర్డీఓ కార్యాలయాలు, కలెక్టరేట్‌లోని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందించాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు 2019 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పాసై 2022 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయి మూడు సంవత్సరాలు అయివుండాలన్నారు. దరఖాస్తు ఫారం 18తో పాటు డిగ్రీ సర్టిఫికేట్ జెరాక్స్ కాపీ జత చేయాలన్నారు. అనంతరం గెజిటెడ్ ఆఫీసర్ చేత అటెస్ట్ చేసుకొని వెరిఫైడ్ విత్ ఒరిజినల్ ఫౌండ్ కరెక్ట్ అని రాయించాలన్నారు. గెజిటెడ్ అధికారి అటెస్ట్ చేయకపోతే ఒరిజినల్ సర్టిఫికేట్లను ఓటరు నమోదు అధికారికి చూపించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి 2016 నవంబర్ 1 నుండి 2022 అక్టోబర్ 31 వరకు 6 సంవత్సరాల కాలంలో 3 సంవత్సరాల కాలం పని చేసిన హైస్కూల్, కాలేజీలు, యూనివర్సిటీల్లో పని చేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులందరు అర్హులన్నారు. ఓటరుగా నమోదు చేసుకొన్న అనంతరం అధికారి నుండి తప్పనిసరిగా రసీదు పొందాలని కలెక్టర్ తెలిపారు.

ఆరోగ్యంపై పోలీసులు ప్రత్యేక దృష్టి

- అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్

చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త: పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్ పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్‌లో ప్రారంభించారు. అడ్మిన్ ఎఎస్పీ జగదీష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకొంటూ ప్రతి ఏడాది పోలీసు సంస్మరణ వారోత్సవాలను అక్టోబర్ 21 నుండి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత మోగా మెడికల్ క్యాంపును చీలాపల్లి సిఎంసి వైద్యాధికారులతో పోలీసు సిబ్బంది, విశ్రాంత సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల విధులు కష్టంతో వుంటాయని వారి డ్యూటీ సమయాలు సైతం భిన్నంగా వుంటాయన్నారు. ఆహారం సైతం సమయానికి తీసుకోలేని పరిస్థితులు నెలకొంటాయన్నారు. విధి నిర్వహణలో పోలీసులు వారి ప్రాణాల కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారన్నారు. పోలీసులు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ లావణ్య, చీలాపల్లి సిఎంసి డాక్టర్లు డాక్టర్ అలెక్స్, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ నోయల్, డాక్టర్ సంతోష్, డాక్టర్ జార్జ్, సాజిద, ఆశీష్, అనసూయలు, నర్సులు సోఫియా, ఎల్సీ, లతా మోడరన్ కంటి వైద్యశాల డాక్టర్లు నోబుల్‌రావు, యాస్మిన్, జువేరియా, డాక్టర్ పాల్ రవికుమార్, డాక్టర్ కదిరుల్లా భాషా తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి ఘనస్వాగతం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : కేంద్ర స్త్రీశిశు సంక్షేమ, మైనారిటి వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి స్మృతి ఇరాని కుటుంబసభ్యులతో మహి మాన్వితమైన కాలసర్ప దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. శుక్రవారం ఆమె కుటుంబసభ్యులతో రాగా ఆమెకు రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ సారధ్యంలో ఘనస్వాగతం పలికారు. వారికి ఇటు బిజెపి, అటు వైకాపా వర్గాలు విడి విడిగా స్వాగతాలు పలికారు. మొదట బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ స్వాగతం పలికారు. ఆమెకు పరిపాలన భవనం వద్ద కోలా ఆనంద్ పుష్పగుచ్చాలతో శాలువలతో సత్కరించారు. ఆమెతో పాటు తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి, బిజెవైయం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్‌రెడ్డి, అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు ఉన్నారు. కాగా పూజల అనంతరం వారికి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ పవిత్రారెడ్డి స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలు కలంకారి కళాఖండాలను అందించారు.

ఎస్వీయూ అంతర్ కళాశాలల మెన్ టోర్నమెంట్ ప్రారంభం

తిరుపతి (క్రీడ), అక్టోబర్ 28, ప్రభాతవార్త : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అంతర్ కళాశాలల మెన్ టోర్నమెంట్‌ను ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సంయుక్త కార్యనిర్వహణ అధికారి సదా భార్గవి ఐఏఎస్ పోటీలను ప్రారంభించి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం సంపాదించినప్పుడే విద్యార్థి వికాసం చెందుతాడని తద్వారా శారీరకంగా మానసికంగా ఉండి ఉన్నత స్థానంలో ఉండగలడని తెలిపారు. గౌరవ అతిథిగా దేవస్థానం విద్యాశాఖ అధికారి డా. ఎం. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీల్లో పాల్గొనడమే ప్రధమమని తద్వారా మంచి వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. పి. భాస్కరుడు, డాక్టర్ ఎం. భీమన్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి : జిల్లా ఎస్పీ

రేణిగుంట, అక్టోబరు 28 ప్రభాతవార్త: అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని ఓ కల్యాణ మండపంలో శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాలను పురస్కరించుకుని రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎస్పీ పరమేశ్వరరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 300 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడి, శస్త్ర చికిత్సలకు, రక్త లేమి కారణంగా ఎంతో మంది మృత్యువాత పడుతున్నారన్నారు. అలాంటి వారికి రక్తం అవసరం ఎంతైనా ఉందన్నారు. చాలా మంది భయపడి రక్తం ఇవ్వడానికి ముందుకు రావడం లేదన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగదనఇ ఇచ్చిన రక్తం కొద్ది గంటల్లోనే మరల శరీరంలో ఉత్పత్తి అవుతుందన్నారు. ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరు రక్తదానానికి అర్హులన్నారు. భయాలను, మూఢ విశ్వాసాలను పక్కనపెట్టి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఆయన ప్రశంసించారు. అనంతరం ఎస్పీ దాదాపు 500 మందికి అన్నదానాన్ని సహపంక్తి రూపంలో దగ్గరుండి వడ్డించారు. శిబిరం నిర్వహించిన రేణిగుంట సబ్ డివిజన్ డీఎస్పీ రామచంద్ర, అర్బన్ సీఐ సుబ్బారెడ్డి, రూరల్ సీఐ ఆరోహణరావు, ఏర్పేడు సీఐ శ్రీహరి, అర్బన్ ఎస్ఐ ఈశ్వరయ్య, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, సిబ్బందిని అభినందించారు. రేణిగుంట మండలం కరకంబాడి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దాదాపు 50 మంది కళాశాల ప్రిన్సిపాల్ నాథమునిరెడ్డి సూచనలతో రక్తదానం చేశారు.

నగర అభివృద్ధికి సమిష్టి కృషి

- కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మేయర్ అముద

చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త: చిత్తూరు నగర అభివృద్ధి కోసం కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు సమిష్టి కృషి చేయాలని మేయర్ అముద పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ కౌన్సిల్ హాలులో శుక్రవారం మేయర్ అముద అధ్యక్షతన అత్యవసర మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేయర్ అముద మాట్లాడుతూ చిత్తూరు నగర అభివృద్ధికి ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని ఇకపై నగర అభివృద్ధి కోసం మరిన్ని పథకాలు, కార్యక్రమాలు అమలు చేయాల్సి వుందన్నారు. చిత్తూరు నగర అభివృద్ధికి సభ్యులు సమన్వయంతో కలసికట్టుగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చిత్తూరు నగర అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నట్లు మేయర్ వివరించారు. కమీషనర్ డాక్టర్ జె. అరుణ మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించిన సమస్యలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకొంటామన్నారు. స్థానిక సమస్యలు, ఇతర ప్రశ్నావళిని సభ్యులు ముందస్తుగా ప్రతిపాదనలు పంపితే తగిన చర్యలు తీసుకొని సమావేశంలో చేపట్టిన చర్యలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యుటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రాయలసీమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం..

ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : రాయలసీమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రాయలసీమ ఆత్మగౌరవ మహా ప్రదర్శన ప్లెక్సీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రజలు అందరూ సంఘీభావం ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పరిపాలన వికేంద్రీకరణకు విద్యార్థులు ప్రజలు సిఎం జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం స్వాగతిస్తున్నారు. రాయలసీమ ఆత్మ గౌరవం యాత్రలో ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నామన్నారు. టిడిపి సానుభూతి పరులు దీన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. ఇలాంటి విషయాల్లో రాజకీయం సరికాదని రాయలసీమకు ద్రోహం చేయొద్దు అని అన్నారు. ప్రవేట్ స్కూల్స్, జూనియర్ కాలేజి యాజమాన్యాలు స్వచ్ఛదంగా పాల్గొంటున్నారన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుండి భారిగా ఇంద్ర ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వరకు కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ డా. శిరిష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్‌లు, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ అభివృద్ధికి మరింత సహకారం :అమ్మవారి సేవలో టిటిడి ఇఓ ధర్మారెడ్డి

తిరుపతి, అక్టోబర్ 28ప్రభాతవార్త: తిరుపతినగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందించేందుకు కృషి చేస్తానని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. అమ్మవారి ఆలయంలో పలు అభివృద్ధిపనులు చేపట్టేందుకు విరాళాలను అందించాలని గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ గోపీయాదవ్, ఇఓ ఎం. మునికృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇఓ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం ఉదయం గంగమ్మను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, నగరమేయర్ డాక్టర్ శిరీష, టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఓ ఎం. మునికృష్ణయ్య అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా

నింద్ర, అక్టోబరు 28 ప్రభాతవార్త :రాష్ట్రంలోని పేద ప్రజల సమస్యలు పరిష్కరించడమే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు. శుక్రవారం మండలంలోని కచ్చరవేడు, పర్వతరాజపురం, పర్వాతరాజపురం యస్‌టి కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పాడి మూడు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దనాలలో 98శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారుఈకార్యక్రమంలోయంపిపిదేపాజలంధర్‌రాజు, మండలవైకాపా కన్వీనర్ వేణురాజు, సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, కో ఆప్షన్ మెంబరు అనిల్, నాయకులు సుధాకర్, గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, తోయజాక్షి, సంపత్‌కుమార్, బాబురెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, సత్యరాజ్, గోపికృష్ణ, మూర్తి, రాము, తదితరులు పాల్గొన్నారు.

బాలాలయ కలశోద్వాసన

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన వినాయక ఆలయం కుమారస్వామి కొండ దిగువన మండపం ఉంది. ఈ మండపం అతి పురాతనమైనది. శిధిలావస్థలో ఉన్న మండపాన్ని జీర్ణోద్ధారణ గావించుటకు రూ.10లక్షలతో ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు ఇక్కడ 'బాలాలయం ఏర్పాటు చేసి' పూజలు నిర్వహించారు. హోమాలు, కలశాలను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా స్థానిక ఆచారం మేరకు పూజలు జరిపారు. శుక్రవారం మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన కలశాల ఉద్వాసన జరిపారు. ధ్వజపటంలో ప్రతిష్టించి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, చింతామణిపాండు తదితరులు పాల్గొన్నారు. కలశాలను కొండపైన వెలసిన కుమారస్వామి ఆలయంలో వెలసిన స్వామికి అభిషేకించారు.

విద్యార్థుల విద్యాభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : మంత్రి రోజా

పుత్తూరురూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త: విద్యార్థుల విద్యాభివృద్ధితోనే రాష్ట్రంతోపాటు దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక పథకాలను తీసుకొచ్చారని గ్రామీణ విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్యను అందించాలని లక్ష్యంతో జగనన్న ముందుకు వెళుతున్నారని విద్యార్థులు బాగా చదువుకుని ఆయన రుణాన్ని తీర్చాలని మంత్రి రోజా అన్నారు. శుక్రవారం పుత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నాడు-నేడు పనులకు రూ.1.10 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ స్కూళ్ళలో చదువుతున్నామని గర్వంగా చెప్పుకునే ఈ రోజు మీకు కూడా ఇవ్వాలనే నాడు-నేడు పనులు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపాలిటీ చైర్మన్ హరి, వైస్ చైర్మన్‌లు జయప్రకాష్, శంకర్, ఎంపీపీ మునివేలు, కౌన్సిలర్లు ఏకాంబరం, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్, నరసింహులు, నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శివాలయం చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, ఆరేటమ్మ ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి, ఆపరంజి, కె.టి.ప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, అధికారులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తడి పొడి చెత్తను వర్కర్లకు అందజేయాలి : కమిషనర్

శ్రీకాళహస్తి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : తడి చెత్త పొడి చెత్త, ప్లాస్టిక్ నిషేధం, ప్లాస్టిక్ ఫ్లేక్సీల నిషేధానికిసంబంధించి శుక్రవారం క్షేత్ర స్థాయిలో కమిషన్ బి. బాలాజి నాయక్ పరిశీలించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బందితో కలసి పలు ప్రాంతాల్లో పరిశీలించారు. అయితే ఈ కార్యక్రమాలో కొంత వివాదాస్పదంగా మారుతున్నాయి. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ఇక్కడకు ప్రతి రోజూ వేలాది మంది అతిథులు, ఇతర ప్రాంతాలకు చెందిన అధికారులు వస్తుంటారు. ఈ దివ్యక్షేత్రంలో పారిశుద్ధ్యంకు ఎంతో ప్రాధాన్యత ఉందని వివరించారు. ముఖ్యంగా పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ ఆదేశాలతో శుక్రవారం పలు వార్డుల్లో పరిశీలించారు.

ప్రజాప్రతినిధుల వినతులపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష

-వినతులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

తిరుపతిరూరల్, అక్టోబర్28 ప్రభాతవార్త: ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి. తదితర ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సమీక్షలో అందించిన వినతులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆగష్టు 3న జరిగిన తిరుపతి జిల్లా నియోజకవర్గ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి తదితర ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి సమీక్షలో తెలిపిన అంశాలపై, వినతులపై శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజీలు సంయూక్తంగా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ, అభివృద్ధి, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వినతులు, పలు అంశాలపై చేపట్టిన చర్యలపై జిల్లా అధికారులు సత్వరమే నివేదికలు తయారు చేసి సంబంధిత రాష్ట్రస్థాయి అధికారులకు పంపుతూ, వాటి ప్రతిని, పురోగతిని ముఖ్యమంత్రి కార్యధర్శి కార్యాలయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు వారి శాఖకు సంబంధించిన వాటిపై ఎస్టిమెట్‌లు సిద్ధం చేసి, ఆయా శాఖల ఉన్నతాధికారులకు పంపాలని కోరారు. పుత్తూరు పి.హెచ్.సి ఆసుపత్రి 30 బెడ్‌ల నుండి 100 బెడ్‌ల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం, వెంకటగిరి నందు స్కిల్ డెవలప్‌మెంట్ కళ